

# మనం

చిత్తూరు | తిరుపతి

4 పేజీలు

బుధవారం 25, మార్చి 2025








# జిల్లాల ఆదాయంలో అనూహ్య మార్పులు

**కలెక్టర్లకు సిఎం చంద్రబాబు దిశానిర్దేశం**






(చిత్తూరు,మార్చ్25,మనం న్యూస్): మూడవ కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లాల మధ్య తలసరి ఆదాయంలో వచ్చిన మార్పులపై కొన్ని ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. 2022–23 సంవత్సరానికి గాను సత్యసాయి జిల్లాలో తలసరి ఆదాయం 2,19, 234 రూపాయలు, అనంతపురం జిల్లాలో 2,33, 521 రూపాయలు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 1,93,763 రూపాయలుగా నమోదైంది. సాధారణంగా అనంతపురం జిల్లా కరువు పీడిత ప్రాంతంగా, వెనుకబడిన జిల్లాగా పరిగణించబడుతుంది. అయితే, కోనసీమలో తలసరి ఆదాయం ఎక్కువగా ఉంటుందని భావిస్తారు. ఉద్యానవన రంగంలో సాధించిన అభివృద్ధి కారణంగా అనంతపురం జిల్లాలు తలసరి ఆదాయంలో వృద్ధిని సాధించింది. తలసరి ఆదాయంలో ముందున్న జిల్లాలలోని ఉత్తమ విధానాలను వెనుకబడిన జిల్లాలలో కూడా అమలు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా, పశుసంవర్ధక రంగం అధిక ఆదాయాన్ని అందిస్తూ, ఎక్కువ మందికి ఉపాధి కల్పిస్తోందని, ఆ తర్వాత ఉద్యానవన, తయారీ రంగాలు ఉన్నాయని, ఈ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించారు.

# టీటీడీ శాశ్వత ఉద్యోగులకు సుపథం దర్శనంపై టీటీడీ ఎస్.డబ్ల్యూ.ఎఫ్ హర్షం

**ప్రధాన సమస్యలు పరిష్కరించాలని**
**టీటీడీ చైర్మన్ బి.ఆర్ నాయుడుకి నేతల వినతి**



తిరుమల,మార్చి 25, మనం న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానం లోని శాశ్వత ఉద్యోగులకు ప్రతి మూడు నెలలకు ఓ మారు సిఫార్సు లేఖల ద్వారా సుపథం దర్శనం కేటాయించాలన్న టీటీడీ బోర్డు నిర్ణయాన్ని తాము హర్షిస్తున్నామని టీటీడీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యునైటెడ్ ఫ్రంట్, (సీఐటీయూ ) అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి. వెంకటరమణ, కాటా గుణశేఖర్, గౌరవాధ్యక్షులు జి. వెంకటేశంలు టీటీడీ చైర్మన్ కు ధన్యవాదాలు తెలియజేశారు. మంగళవారం నాటి సాయంత్రం తిరుమల లో టీటీడీ చైర్మన్ కార్యాలయంలో ఆయనను కలిసి టీటీడీలో నెలకొని ఉన్న వివిధ రకాల సమస్యలను పరిష్కరించమని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించారు. టీటీడీ ఉద్యోగులు, పెన్షనర్స్ కు ఇంటి స్థలాల సమస్యను పరిష్కరించాలని, ఇచ్చిన స్థలాల వద్ద సౌకర్యాలు మెరుగుపరచాలని టిటిడి హెల్త్ ఫండ్ ను బలోపేతం చేయాలని, రియంబర్స్మెంట్ సౌకర్యాన్ని కొనసాగించాలని, దీర్ఘకాలికంగా పెండింగ్ లొ ఉన్న మెడికల్ బిల్స్ రిలీజ్ చేయాలని, ఐదేళ్లుగా పెండింగ్ లో ఉన్న ప్రమోషన్లను పూర్తి చేయాలని, రెండు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న కారుణ్య నియామకాలు భర్తీ చేయాలని, టీటీడీలో ఖాళీగా ఉన్న 8వేల పోస్టులు భర్తీ చేసి పని భారాన్ని తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. టిటిడి ఉద్యోగులు మరియు పెన్షనర్లకు పిలిగ్రిం అలవెన్స్ గత రెండు పిఆర్సిలుగా పెంచలేదని దానిని 2500 నుంచి 5000 రూపాయలకు పెంచవలసిందిగా విజ్ఞప్తి చేశారు. టీటీడీ ఉద్యోగ సంఘ ఎన్నికలు నిర్వహించాలని వినపత్రంలో పేర్కొన్నారు. టిటిడిలో చెల్లిస్తున్న వివిధ అలవెన్సులు, యూనిఫామ్, రిస్క్ అలవెన్సు, పెంచాలని టిటిడిలో ఆఫీస్ సబార్డినేట్స్ కు పెరిగిన పనిబారాన్ని తగ్గించాలని, వివిధ డిపార్ట్మెంట్లోని ఉద్యోగులకు కన్వర్షన్ ను అమలు చేయాలని, పదవి విరమణ పొందుతున్న వారికి టీటీడీ యాజమాన్యం సత్కరించే సాంప్రదాయాన్ని పునరుద్ధరించాలని, టీటీడీ ఔట్సోర్సింగ్, కార్పొరేషన్ మరియు సొసైటీ లలో పనిచేస్తున్న కార్మికులకు టైం స్కేల్ అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. టీటీడీ ఉద్యోగుల నివసించే గృహాలు ఆధునికరించాలని విజ్ఞప్తి చేశారు. టిటిడి కల్యాణ మండపాల్లో ఉద్యోగులు నిర్వహించుకునే కార్యక్రమాలకు ఉద్యోగులకు 80% రాయితీ ఇచ్చి కాషన్ డిపాజిట్ ఉద్యోగులకు మినహాయించాలని ఆ వినతి పత్రంలో వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిటిడి ఉద్యోగ కార్మిక సంఘాల నాయకులు పద్మనాభం, దయాకర్, శ్రీలక్ష్మి, ఆదిలక్ష్మి, హనుమంత రెడ్డి వేణు, ఆవుల నరేష్, పయ్యావుల రాజశేఖర్, ధారా రవికుమార్, చొక్క లింగం, కోనేటి బాలాజీ, వి. ముని కిరణ్, పవన్, సుబ్రహ్మణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రగిరిలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు....

**పార్టీలు అతీతంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు : ఎమ్మెల్యే పులివర్తి నాని**





చంద్రగిరి మార్చి 25 మనం న్యూస్ : చంద్రగిరిలో ముస్లిం సోదరులకు మంగళవారం స్థానిక శాసనసభ్యులు పులివర్తి నాని ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. పార్టీలకు అతీతంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార విందు ఎమ్మెల్యే ఏర్పాటు చేశారు. స్థానిక కొత్తపేటలోని ఎమ్మెస్సార్ కళ్యాణ మండపంలో జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఉపవాసం విరమించిన ముస్లిం సోదరులకు ఆయన పండ్లు అందజేశారు.

ఎమ్మెల్యే పులివర్తి నాని ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. రంజాన్ పవిత్రమైన నెల అని, ఇది మత సామరస్యానికి ఉదాహరణ అని అన్నారు. నెలవంక కనిపించినప్పటి నుంచి ముస్లిం సోదరులు ఉపవాసం ఉండి భక్తితో ప్రార్థనలు చేస్తారని తెలిపారు. ముస్లిం సోదరులకు ఏ కష్టం వచ్చినా తనను సంప్రదించాలని కోరారు. పలు సమస్యలు నా దృష్టికి ముస్లిం మత పెద్దలు తీసుకువచ్చినట్లు తెలిపారు. ముస్లిం పెద్దలకు సోదరులకు అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో మాత్రమే రాజకీయాలు ఎన్నికల తరవాత మనమంతా ఒక్కటే అన్నారు. పార్టీలకతీతంగా కలసి పని చేద్దాం... అభివృద్ధిని కలసి సాధిద్దాం... అని ముస్లిం సోదరులకు పిలుపునిచ్చారు. ముస్లిం సోదరులకు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందు స్వయంగా ఎమ్మెల్యే పులివర్తి నాని వడ్డించారు. ఎమ్మెల్యే స్వయంగా తన చేతుల మీదుగా అందరిని పలకరిస్తూ వడ్డించడం ఎంతో సంతోషంగా ఉందని ముస్లిం సోదరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌస్ బాష, మస్తాన్, బాహార్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లి నేని సుబ్రహ్మణ్య నాయుడు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# ప్రజల భద్రతే మా భాద్యత" అనే నినాదంతో ట్రాఫిక్ పై అవగాహన సదస్సు






తిరుపతి క్రైమ్,మార్చి25,మనం న్యూస్: తిరుపతి శ్రీజ పాల సంస్థ లో పని చేస్తున్న సుమారు 560 మంది ఉద్యోగులకు తో ట్రాఫిక్ మరియు రాంగ్ రూట్ లో వెల్లడం వల్లన కలిగే నష్టాల పై వివరించారు. అంతే కాకుండా ట్రాఫిక్ పై ప్రత్యక్షంగా మరియు ఆన్లైన్ ద్వార ట్రాఫిక్ నిబంధనల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ రవి మనోహరాచారి మాట్లాడుతూ... రోడ్డుపైకి ఏ వాహనాన్ని అయిన తీసుకువచ్చే ముందు ట్రాఫిక్ నిబంధనలు పాటించి తోటివారికి నష్టం కలిగించకుండా వాహనాన్ని నడపాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోతే ట్రాఫిక్ లో చిక్కుకుని తీవ్ర ఇబ్బందులు పడతారన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించి తోటి వారికి ఆదర్శంగా నిలవాలన్నారు. అంతేకాకుండా ఈ మధ్యకాలంలో ప్రతి ఒక్కరూ రాంగ్ రూట్ లో వెళ్ళడం పరిపాటిగా మారింది, రాంగ్ రూట్ లో వెళ్ళడం వలన జరిగే అనార్థాల గురించి వివరించారు. రాంగ్ రూట్ లో వెళ్ళితే ఇంటికి త్వరగా వెళ్ళవచ్చని వెళ్లి... వారితో పాటు ఇతరులకు ఇబ్బంది కల్గిచడంతోపాటు రోడ్డు యాక్సిడెంట్స్ కూడా జరుగుతున్నయన్నారు. ఇప్పటికైన ప్రజలు స్పందించి ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ట్రాఫిక్ డిఎస్పి రామకృష్ణ చారి, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్లు సుబ్బారెడ్డి,సంజీవ్ కుమార్, శ్రీజ సి.ఎం.ఓ. తిమ్మప్ప ఎస్.ఐ లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## టీటీడీకి కెమెరా విరాళం



తిరుమల,మార్చి25,మనం న్యూస్:నెల్లూరుకు చెందిన వంశీరామ్ బిల్డర్స్ అధినేత వంశీరామ్ సుబ్బారెడ్డి మంగళవారం నాడు, రూ.8.84 లక్షలు విలువైన కెనాన్ డిజిటల్ మిర్రర్ లెస్ కెమెరా, లెన్సులను టీటీడీకి విరాళంగా అందించారు.దాత తరపున టీటీడీ బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి తిరుమలలోని టీటీడీ అదనపు ఈవో కార్యాలయంలో అదనపు ఈవోకు కెమెరా, లెన్సులను అందజేశారు.



## తుడా ప్లాట్స్ అమ్మకాలు వేగవంతం చేయండి.

**ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య**

తిరుపతి నగరంలోని అన్నమయ్య కూడలి వద్ద నిర్మిస్తున్న తుడా టవర్స్ అమ్మకాలు వేగవంతం చేయాలని ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. తుడా ప్లాట్స్ అమ్మకాలు తదితర అంశాలపై మంగళవారం తుడా కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తుడా టవర్స్ కు వేలం పాట నిర్వహించగా విశేష స్పందన లభించిందని అన్నారు. టవర్స్ నిర్మాణ పనుల్లో ఆలస్యం అవుతోందని పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. అందరూ పాల్గొని టవర్స్ అమ్మకాలు వేగవంతం చేయాలని అన్నారు. రానున్న ఫిబ్రవరి లోపు పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో ఎస్సీ కృష్ణారెడ్డి ఈఈ రవీంద్ర మరియు అధికారులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే పులివర్తి నాని కి పెండ్లి రోజు శుభాకాంక్షలు

**తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి**

తిరుచానూరు, మార్చి 25 (మనం న్యూస్) శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులు. ముందుగా ఆలయానికి విచ్చేసిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని దంపతులకు ఘనంగా సన్మానించి సాదర స్వాగతం పలికిన తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి, ఆలయ ఏ ఈ ఓ దేవరాజులు, కూటమి నాయకులు, కార్యకర్తలు. అనంతరం అమ్మవారి కుంకుమ సేవలో పాల్గొని ఎమ్మెల్యే దంపతులకు ఆలయ అధికారులు అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అల్మినేని మధు, మధుశేఖర్, తిరుచానూరు టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షుడు కిషోర్ రెడ్డి, తిరుపతి రూరల్ జనసేన అధ్యక్షుడు వెంకట్ రాయల్, వాసు, హరి రామ్ రెడ్డి, దామ సాయి రాయల్, డిస్కో శివ, ఉమాపతి కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని సన్మానించిన శ్రీశ్రీశ్రీ కట్టా పుట్టాలమ్మ ఆలయ ధర్మకర్త కుర్ర కాలువ వాసు.



రేణిగుంట: మార్చ్ 25, మనం న్యూస్ ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ ను గుంటూరులో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చేసిన చేసిన కేంద్రమంత్రి చంద్రశేఖర్ నీ గౌరవ సూచకంగా కలిసిన కరకంబాడి శ్రీ శ్రీ శ్రీ కట్ట పుట్టాలమ్మ ఆలయ వంశపారంపర్య ధర్మకర్త మరియు యువనేత కుర్ర కాలువ వాసు కలిశారు.అనంతరం ఆయనను దుశ్శాలువతో సన్మానించి సత్కరించారు. ఈ నేపథ్యంలో శ్రీ కట్ట పుట్టాలమ్మ తల్లి ఆలయానికి తమరు విచ్చేయాలని కేంద్ర మంత్రిని వాసు కోరారు. అమ్మవారి మహిమలను, ప్రతి ఏటా నిర్వహించే జాతర విశిష్టతను కేంద్రమంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వర్ల నారాయణ మరియు కార్యదర్శి సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




9 నెలల్లో ఉద్యోగులకు రూ.7230 కోట్ల బకాయిలు విడుదల చేశాం 4

## టీటీడీకి రూ.10.11 లక్షలు విరాళం



తిరుమల,మార్చి25,మనం న్యూస్:మధ్య ప్రదేశ్ రాష్ట్రంలోని ఇండోర్ నగరానికి చెందిన గౌరవ్ ఐరెన్ అనే భక్తుడు మంగళవారం శ్రీవేంకటేశ్వర సర్వ శ్రేయస్ ట్రస్టుకు రూ.10,11,111/- విరాళంగా అందించారు. ఈ మేరకు తిరుమలలోని టీటీడీ చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీ.ఆర్ నాయుడుకు విరాళం డీడీని అందజేశారు. ఈ సందర్భంగా దాతను చైర్మన్ అభినందించారు.

## వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం లో విశ్వ వాసు నామ సంవత్సరం పంచాంగ ఆవిష్కరణ





కాణిపాకం మార్చ్ 25 మనం న్యూస్ శ్రీ స్వామివారి ఆలయంలోని కళ్యాణ వేదిక నందు ఈరోజు అట్టహాసంగా కాణిపాకం దేవస్థానం వారిచే దాతల సహకారంతో మొట్టమొదటిసారిగా ముద్రించిన 2025- 2026 శ్రీ విశ్వావాసు నామ సంవత్సరం గంటల పంచాంగమును ఈరోజు ఆవిష్కరించడం జరిగింది, ఈ పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమమునకు శ్రీ కుప్పా విశ్వనాథ శాస్త్రి గారు తిరుపతి వారు, శ్రీ మార్తి వెంకట రామ శర్మ గారు, హైదరాబాద్ వారు, విచ్చేసి పంచాంగ ఆవిష్కరణలో పాల్గొని పంచాంగ విశిష్టతను ప్రవచనాలను తెలియజేశారు, ముందుగా పంచాంగములను శ్రీ స్వామి వారి దగ్గర ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించి తర్వాత ఆలయంలో కల్యాణ వేదిక దగ్గర ఆవిష్కరించడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో శ్రీ పెంచల కిషోర్ గారు, కాణిపాకం దేవస్థానం ఆస్థాన పంచాంగ కర్త, పంచాంగ రూపకర్త శ్రీ అత్తూలి శివకుమార్ శర్మ గారు, ఏఈఓ లు రవీంద్రబాబు, ఎస్ వి కృష్ణారెడ్డి, హరి మాధవరెడ్డి, సూపర్డెంట్లు కోదండపాణి, వాసు, అర్చకులు, వేద పండితులు, ఆలయ ఉభయదారులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి సన్నిధిలో మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు



కానిపాకం మార్చ్ 25 మనం న్యూస్ శ్రీ స్వామి వారిని దర్శించుకున్న అనంతపురం జిల్లా మడకశిర శాసనసభ్యులు మరియు టీటీడీ బోర్డు సభ్యులు శ్రీ %వీ.వా% రాజు గారు, స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాటు చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు చిత్రపటాన్ని అందజేసిన దేవస్థానం ఈ.వో శ్రీ పెంచల కిషోర్ గారు, ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, రవి, తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 26న తిరుమలలో తాళ్లపాక అన్నమయ్య 522వ వర్ధంతి మహోత్సవం

తిరుమల,మార్చి25,మనం న్యూస్: పదకవితా పితామహుడు శ్రీ తాళ్ళపాక అన్నమాచార్యల 522వ వర్ధంతి మహోత్సవాన్ని మార్చి 26న తిరుమలలో టీటీడీ నిర్వహించనుంది. ఈ సందర్భంగా శ్రీవారి ఆలయం నుండి శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమలయప్పస్వామివారు ఊరేగింపుగా బయల్దేరి సాయంత్రం 5.30 గంటలకు నారాయణగిరి ఉద్యానవనాలకు చేరుకుంటారు. అనంతరం అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు సప్తగిరి సంకీర్తనా గోష్ఠిగానం నిర్వహించనున్నారు. అటు తరువాత స్వామివారు ఉభయదేవేరులతో కలిసి ఆలయానికి వేంచేపు చేస్తారు.

## పీఠాధిపతులను మర్యాదపూర్వకంగా కలిసిన టీటీడీ చైర్మన్



తిరుమల,మార్చి25,మనం న్యూస్: పాలిమారు మఠం పీఠాధిపతి విద్యాధీశ తీర్థ స్వామిజీ, భీమనకట్టె మఠం పీఠాధిపతి రఘువరేంద్ర తీర్థ స్వామిజీలను తిరుమలలోని వ్యాసరాజ మఠంలో టీటీడీ చైర్మన్ బీ.ఆర్. నాయుడు మంగళవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హిందూ ధర్మవ్యాప్తికి టీటీడీ చేపడుతున్న కార్యక్రమాలు, ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు ఆదేశాలతో దేశంలోని అన్ని రాష్ట్రాల రాజధానుల్లో శ్రీవారి ఆలయాల నిర్మాణానికి కృషి చేస్తున్నట్లు చైర్మన్ స్వామీజీలకు వివరించారు. భక్తులు సంతృప్తిగా తిరుమల యాత్రను పూర్తి చేసుకునేలా టీటీడీ పని చేయాలని పీఠాధిపతులు చైర్మన్ కు సూచించారు. శ్రీవారి అనుగ్రహంతో టీటీడీ తలపెట్టే అన్ని కార్యక్రమాలు సఫలీకృతం కావాలని స్వామీజీలు ఆశీస్సులు అందజేశారు. అనంతరం చైర్మన్ ను స్వామీజీలు పట్టు శాలువతో సన్మానించి, మహా భారతం గ్రంథాన్ని బహుకరించి ఆశీర్వదం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు నరేష్ కుమార్ పాల్గొన్నారు.

# మెట్లోత్సవంలో పాల్గొనడం ఎంతో పుణ్యఫలం







**అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు రాజగోపాలరావు**

### భజనమండళ్ల గోవింద నామస్మరణతో మార్మోగిన నడకమార్గం


తిరుపతి(టీటీడి),మార్చి25,మనం న్యూస్: పూర్వం నుండి ఎందరో మహనీయులు మెట్ల మార్గంలో తిరుమలకు నడిచివెళ్లి స్వామివారి కృపకుపాత్రులయ్యారని టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు రాజగోపాలరావు చెప్పారు. ఇలాంటి మెట్లోత్సవంలో పాల్గొనడం ఎంతో పుణ్యఫలమన్నారు. టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో శ్రీమాన్ తాళ్లపాక అన్నమాచార్యుల 522వ వర్ధంతి మహోత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం అలిపిరి పాదాలమండపం మెట్లోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా రాజగోపాలరావు మాట్లాడుతూ శ్రీమాన్ అన్నమాచార్యులు, శ్రీకృష్ణదేవరాయలు లాంటి మహనీయులు భక్తిప్రపత్తులతో తిరుమల కొండలను అధిరోహించి స్వామివారి వైభవాన్ని దశదిశలా వ్యాప్తి చేశారని వివరించారు. అలాంటివారి అడుగుజాడలలో నడిచి ఆ దేవదేవుని కృపకు అందరూ పాత్రులు కావాలనే తలంపుతో టీటీడీ మెట్లోత్సవాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీటీడీ దాస సాహిత్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి ఆనంద తీర్థ చార్యులు, అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు మరియు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన దాదాపు 700 మందికిపైగా భజనమండళ్ల సభ్యులు భజనలు చేసుకుంటూ తిరుమలకు చేరుకున్నారు.

## శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో

# ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం


### మార్చి 26న అంకురార్పణ







తిరుపతి(టీటీడి),మార్చి25,మనం న్యూస్: తిరుపతి శ్రీ కోదండరామస్వామివారి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా జరిగింది. ఆలయంలో మార్చి 27 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగనున్న విషయం విదితమే. బ్రహ్మోత్సవాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, సహస్రనామార్చన నిర్వహించారు. ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఇందులో భాగంగా ఆలయాన్ని శుద్ధి చేసి, పసుపు, కుంకుమ, చందనం, కర్పూరం, కిచిలిగడ్డ, కస్తూరి పసుపు, పచ్చాకు తదితరాలతో తయారుచేసిన సుగంధ మిశ్రమాన్ని గర్భాలయ గోడలకు ప్రోక్షణ చేశారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు.ఆలయానికి పరదాలు విరాళం :శ్రీ కోదండరామాలయానికి మంగళవారం హైదరాబాదుకు చెందిన శ్రీమతి ప్రసన్నరెడ్డి అనే భక్తురాలు మూడు పరదాలు, నాలుగు కురాళాలు విరాళంగా అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, ఏఈవో శ్రీ రవి, సూపరింటెండెంట్ శ్రీ ముని శంకరన్, ప్రధాన అర్చకులు శ్రీ ఎపి.ఆనందకుమార్ దీక్షితులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సురేష్, ఇతర అధికారులు పాల్గొన్నారు. మార్చి 26న అంకురార్పణ : శ్రీ కోదండరాముని బ్రహ్మోత్సవాలకు మార్చి 26వ తేదీ రాత్రి 7 నుండి 8.30 గంటల వరకు ఘనంగా అంకురార్పణ జరుగనుంది. ఈ సందర్భంగా సేనాధిపతి ఉత్సవం, మేదిని పూజ, మృత్సంగ్రహణం తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు.

# సప్తవర్ణ శోభితం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి పుష్పయాగం







### విశేషంగా పాల్గొన్న భక్తులు

చంద్రగిరి: మండలంలోని శ్రీనివాసమంగాపురం వద్ద ఉన్న శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం పుష్ప యాగ మహోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం 7 నుండి 10 గంటల వరకు యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం 10 నుండి 11 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు. మధ్యాహ్నం 2 నుండి 4 గంటల వరకు పుష్పయాగం కన్నులపండుగగా నిర్వహించారు. 12 రకాల పుష్పాలు, 6 రకాల ఆకులతో శ్రీ కళ్యాణ వెంకన్నకు పుష్పద యాగాన్ని నిర్వహించారు. చామంతి, రోజాలు, గన్నేరు, సంపంగి, మల్లెలు, రుక్షి, కనకాంబరాలు, తామర, కలువ, మొగలిరేకులు, మాను సంపంగి పుష్పాలు, తులసి, దవనం, మరవం, బిల్వం, పన్నీరాకు వంటి ఆకులను ఉపయోగించారు. పుష్పయాగానికి 4 టన్నుల పుష్పాలను దాతలు విరాళంగా అందించారు. ఆంధ్ర ప్రదేశ్, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుండి పుష్పాలు విరాళం గా అందాయి. ఈ కార్యక్రమంలో టీటీడీ బోర్డు సభ్యులు శ సుచిత్ర ఎల్ల, ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి, గార్డెన్ సూపరింటెండెంట్ శ్రీనివాసులు, గార్డెన్ మేనేజర్ జనార్దన్ రెడ్డి, ఏఈవో గోపినాథ్, సూపరింటెండెంట్లు రమేష్, రాజ్‌కుమార్, ఆలయ అర్చకులు బాలాజి రంగాచార్యులు, టెంపుల్ ఇన్స్పెక్టర్ ధనశేఖర్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## తుంబకుప్పం గ్రామపంచాయతీలో ప్రధాన రహదారిని ఆక్రమించిన వారితో చర్చిస్తున్న పలమనేరు ఆర్డిఓ భవాని.



బంగారుపాళ్యం. మార్చి 25. మనం న్యూస్: చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మండల పరిధిలోని తుంబకుప్పం గ్రామపంచాయతీలో ప్రధాన రహదారిని ఆక్రమించిన విషయమై గత రెండున్నర నెలలుగా వివాదం కొనసాగుతుండగా మంగళవారం పలమనేరు ఆర్డిఓ భవాని మండల అధికారులైన తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్ ఇన్చార్జి ఎంపీడీవో శ్రీధర్ ల తో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు.ఆక్రమణ జరిగిందని నిర్ధారించుకున్న ఆర్డీవో భవాని ఆక్రమణదారులతో మాట్లాడుతూ, అక్రమ కంచెను తొలగించాలని ఆదేశించగా, వారు తొలగించడానికి నిరాకరిస్తూ పి జి ఆర్ ఎస్ నందు ఫిర్యాదుదారుడైన ఆంధ్రప్రభ విలేకరి జ్యోతినాథ్ ను ఉద్దేశించి నోటితో చెప్పరాని విధముగా బూతులను తిట్టడం జరిగింది. ఉన్నత అధికారులైన ఆర్డీవో తాసిల్దార్ మండల అభివృద్ధి అధికారి మండల సర్వేయర్ సచివాలయ సిబ్బంది అందరి సమక్షంలో బూతులు తిట్టడం చర్చనీయాంశంగా మారింది. సదరు విషయమై బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఆంధ్రప్రభ రిపోర్టర్ జ్యోతినాథ్ తెలిపారు. ఈక్షేత్ర పర్యటనలో తాసిల్దార్ బాబు రాజేంద్రప్రసాద్,మండల అభివృద్ధి అధికారి శ్రీధర్, మండల సర్వేయర్ లావణ్య, విఆర్ఓ రూపేష్,విలేజ్ సర్వేయర్ తేజ,జిఎంఎస్కే మాధవి సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్న కంచి పీఠాధిపతి శ్రీ జగద్గురు ఆదిశంకరాచార్య శ్రీ శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ



శ్రీకాళహస్తి,మార్చి 25,మనం న్యూస్.శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని కంచి పీఠాధిపతి శ్రీ జగద్గురు ఆదిశంకరాచార్య శ్రీ శ్రీ శ్రీ శంకర విజయేంద్ర సరస్వతి స్వామీజీ మంగళవారం దర్శించుకున్నారు. స్వామి అమ్మవార్ల మూడో కాల అభిషేకానికి దేవస్థానానికి విచ్చేసిన కంచి పీఠాధిపతి స్వామీజీ వారిని దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి స్వాగతం పలికారు.శ్రీ స్వామి జీ శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తి స్వామి వారి అభిషేక సేవలో పాల్గొన్నారు.అనంతరం శ్రీ మేధా గురుదక్షిణామూర్తి సన్నిధానం వద్ద శ్రీ కంచి పీఠాధిపతి శ్రీ జగద్గురు ఆదిశంకరాచార్య శ్రీశ్రీ శ్రీ విజయేంద్ర సరస్వతి స్వామీజీ వారిని శేష వస్త్రంతో సత్కరించి శ్రీ జ్ఞాన ప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తి స్వామి వారి తీర్థ ప్రసాదాలను చిత్రపటాన్ని అందజేశారు.

## విద్యార్థులకు క్రీడాసామగ్రి పంపిణీ చేసిన. ఎమ్మెల్యే.ఎన్.పి.విక్రమ్







బంగారుపాళ్యం మార్చి 25 మనం న్యూస్. బంగారుపాళ్య మండలంలోని నలగంపల్లి ప్రభుత్వ పాఠశాల నందు బాలబాలికలకు మంగళవారం క్రీడా సామాగ్రి వితరణ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ క్రీడాకారులకు ముఖ్యఅతిథిగా మన పూతలపట్టు శాసనసభ్యులు పాల్గొని పాఠశాల చదువుతున్న బాగా బాగా చదివి మంచి మార్కులు తెచ్చి తదితరులకు ఉపాధ్యాయులకు మంచి పేరుతో తేవాలని అన్నారు. క్రీడలతో పాటు అన్ని విధాల ముందు ఉండాలని అన్నారు. చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం నలగాంపల్లి గ్రామానికి చెందిన ఎన్నారై ఎన్.పి.విక్రమ్ తన స్వగ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు తన తండ్రి, చెల్లెలు జ్ఞాపకార్థం స్థానిక ఎమ్మెల్యే మురళీమోహన్, మండల టిడిపి అధ్యక్షుడు ఎన్.పి.జయప్రకాష్ నాయుడుల చేతుల మీద మంగళవారం క్రీడా సామగ్రి వితరణ చేశారు.ఈ సందర్భంగా ఎన్.పి.జయప్రకాష్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి గొప్ప స్థాయికి చేరుకోవాలని మీకు ఆట స్థలం ఏర్పాటుకు ఎమ్మెల్యేకి తెలిపి ఏర్పాటు చేస్తామని అన్నారు.ఎన్.పి.విక్రమ్ మాట్లాడుతూ మా తండ్రి ఈ కార్యక్రమాన్ని 30సం రాలు ముందు నుండి చేపట్టారని ఇప్పుడు అదే కార్యక్రమాన్ని మా కుటుంబం కొనసాగిస్తున్నట్లు తెలిపారు.ఎవరైతే 10వ తరగతిలో స్కూల్ కి ఫస్ట్ వస్తారో వారికి లాప్ టాప్ బహుమతిగా ఇస్తానని హామీ ఇచ్చారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని గొప్ప స్థాయికి వెళ్లాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్.పి.జయచంద్ర నాయుడు,ఎన్ పి.శ్యామలమ్మ,స్థానిక సర్పంచ్ షీబా స్వామిదాసు,ఎంపిటిసి ప్రసన్న విజయకుమార్,ఎన్.పి.ధరణి,జనార్ధన్ గౌడ్,నాగరాజ గౌడ్,మడుపోలూరు సూరి,టి.కె.హరిప్రసాద్, చందు,నవీన్,భార్గవ్,ఎన్.పి.విక్రమ్ కుటుంబ సభ్యులు,పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, గ్రామస్తులు,మండల టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## 9 నెలల్లో ఉద్యోగులకు
# రూ.7230 కోట్ల బకాయిలు విడుదల చేశాం

**గత ప్రభుత్వం రూ.20,637 కోట్ల బకాయిలు పెట్టేసింది**

**ఉద్యోగులు కూడా ప్రభుత్వంలో భాగమే**

**అందుకే ఇబ్బందులున్నా వారి బకాయిలు విడుదల చేశాం**

**సౌలభ్యాన్ని బట్టి మిగిలిన బకాయిలు విడుదల చేస్తాం**

**కలెక్టర్ల సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి**

**పీ4లో ఉద్యోగ కుటుంబాలు భాగస్వామ్యం కావాలని పిలుపు**

**ప్రతి కుటుంబానికి ఇంటి స్థలం ఉండేలా చూడాలని ఆదేశం**

అమరావతి: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు గత ప్రభుత్వం చెల్లించకుండా ఎగ్గొట్టిన బకాయిల్లో రూ.7230 కోట్లు బకాయిలు ప్రస్తుతం విడుదల చేశామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్డించారు. ఇప్పటికే రూ.1,030 కోట్లు విడుదల చేశామని, తాజాగా ఇప్పుడు మరో రూ.6200 కోట్లు విడుదల చేశామని ఆయన గుర్తు చేశారు. సచివాలయంలో జరుగుతున్న జిల్లా కలెక్టర్ల సదస్సులో భాగంగా ఆయన పీ4 కార్యక్రమం గురించి జరిగిన సమీక్ష సందర్భంగా సీఎం ఈ విషయాలు వెల్లడించారు. ఉద్యోగులు ప్రభుత్వంలో భాగమని, వారికి న్యాయంగా అందాల్సిన అలవెన్సులు అందించకుండా గత ప్రభుత్వం ఏకంగా రూ.20,637 కోట్లు ఎగ్గొట్టి బకాయిలు పెట్టిందన్నారు. తమ ప్రభుత్వం ఇప్పుడు ఉద్యోగులకు ఆ బకాయిల్లో కొంత చెల్లించామన్నారు. ఆర్థిక ఇబ్బందులున్నా ఉద్యోగులకు వారి బకాయిలు విడుదల చేస్తున్నామని చెప్పారు. మిగిలిన బకాయిలు కూడా వెసులుబాటును బట్టి విడుదల చేస్తామన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు కూడా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి చొరవ తీసుకోవాలన్నారు. పీ4 కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు కూడా భాగస్వామ్యం కావాలని కోరారు. ఉద్యోగుల కుటుంబాలు కూడా తమకు చేతనైనంతలో ఒక పేద కుటుంబాన్ని పైకి తీసుకురావడానికి కృషి చేయాలని కోరారు. ఈ ప్రభుత్వం అందరిదీ అందరి సంక్షేమం కొరకు పనిచేస్తుందని సీఎం స్పష్టం చేశారు. సమాజంలో 10 శాతం ఉన్నతంగా ఉన్న సంపన్నవర్గాలు సమాజంలో అట్టడుగున ఉన్న 20 శాతం నిరుపేద కుటుంబాలను స్వచ్ఛందంగా దత్తత తీసుకుని వారి అభ్యున్నతికి తోడ్పాటు అందించాలన్నారు. దీనికోసం ఉగాది రోజులు ప్రత్యేక కార్యక్రమం ప్రారంభిస్తున్నామని, దీన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఒక కుటుంబానికి ఒక పారిశ్రామిక వేత్త ఉండేలా చేయాలన్నదే తమ ఆశయమన్నారు ఇందులో భాగంగా వన్ ఫ్యామిలీ ఒన్ ఎంటర్‌ప్రెన్యూర్ కార్యక్రమం చేపడుతున్నట్లు చెప్పారు.

**ప్రతి కుటుంబానికి ఇంటి స్థలం**

రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి ఇంటి స్థలం ఉండేలా చూడాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్ని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రతి కుటుంబానికి రెండు లేదా మూడు సెంట్ల స్థలం ఇవ్వాలని నిర్దేశించామన్ని దీన్ని సాధించే దిశగా జిల్లా కలెక్టర్లు కృషి చేయాలన్నారు. ఇప్పటికే దీనికి సంబంధించిన డేటా అందుబాటులో ఉందని, ఒక కుటుంబాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని జిల్లా కలెక్టర్లు నిజంగా ఇల్లు, ఇంటి స్థలం లేని కుటుంబాలు ఏవి అనేవి గుర్తించి నిజమైన అర్హులకు ఇంటి స్థలం కేటాయించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాబోయే నాలుగు సంవత్సరాల్లో ఎవ్వరికీ కూడా ఇల్లు లేదనే సమస్యే లేకుండా ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలన్నారు. ఇప్పటికే పురపాలక శాఖ పట్టణాల్లో ఇంటింటికి కుళాయి ద్వారా మంచినీరు అందించే లక్ష్యాన్ని నిర్దేశించుకుందని, గ్రామాల్లో కూడా ఐదు దశల్లో ఈ కార్యక్రమం పూర్తి చేయాలని సంకల్పించామన్నారు. దీనికోసం రూ.55వేల కోట్లు అవసరమని అది సాధించేలా కూడా 64 ప్రాజెక్టుఉ రూపొందించామన్నారు. జిల్లాల్లో జరుగుతున్న అన్ని ప్రాజెక్టుల పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్లను సీఎం ఆదేశించారు. అది ఎలాంటి ప్రాజెక్టు అయినా సరే అది పెండింగులో పడకుండా పూర్తి చేయాలన్నారు.

**ప్రతి ఇంటికీ ఇంటర్నెట్**

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఇంటర్నెట్ సదుపాయం కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. ఫైబర్‌నెట్ ద్వారా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి కనెక్టివిటీ సదుపాయం ఉండేలా చూడాలన్నారు. ప్రతి గ్రామానికి పల్లెకు కూడా రహదారి సదుపాయం, కనెక్టివిటీ తీసుకురావడం పెద్ద కష్టమేమీ కాదని ఈ దిశగా అధికారులు దృష్టి సారించాలన్నారు.

**వడ్డెరలకు క్వారీలు**

రాష్ట్రంలో వడ్డెర సామాజిక వర్గాలకు క్వారీలు ఇవ్వాలని సంకల్పించామని సీఎం తెలిపారు. అది వాళ్ల కుల వృత్తి కాబట్టి ఆ సామాజిక వర్గానికి క్వారీలు ఇస్తే వారి జీవన ప్రమాణాలు పెరుగుతాయన్నారు. ఇప్పటికే గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు కేటాయించామని, అవి సక్రమంగా అమలవుతున్నాయో లేదో అధికారులు పర్యవేక్షించాలన్నారు. అలాగే మత్స్య కారులకు చెరువుల్లో చేపలు పెంచుకునే సదుపాయం కల్పించేలా చర్యలు తీసుకుని వారి జీవన ప్రమాణాలు పెరిగేందుకు దోహదపడతామన్నారు. చేనేతలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్తు ఇచ్చామని అది వారికి ఎంతో ఉపయోగకరంగా ఉందన్నారు. మైనార్టీల సంక్షేమానికి కూడా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చెప్పారు. చేతివృత్తులు, హస్తకళలను ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించాలన్నారు.

**జనాభా పెరగాలి**

రాష్ట్రంలో జనాభా పెరగాల్సిన అవసరముందన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం 1.5శాతం ఫెర్టిలిటీ రేట్ ఉందని, రాబోయే ఏడెనిమిదేళ్లలో పాపులేషన్ తిరోగమనం పట్టనుందని, ఇది అందరూ గుర్తుంచుకోవాలన్నారు. ఉత్తరాది రాష్ట్రంలో జనాభా పెరుగుతుండగా దక్షిణాది రాష్ట్రాల్లో జనాభా తగ్గుముఖం పట్టనుందని చెప్పారు. జనాభా నిర్వహణ కూడా చాలా కీలకాంశమన్నారు. అన్ని వర్క్ ప్లేసుల్లో చైల్డ్ కేర్‌సెంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. బర్త్ అండ్ డెత్ సర్టిఫికెట్లు రియల్ టైమ్‌లో జారీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పీ4 అనేది గేమ్ ఛేంజర్‌గా మారనుందన్నారు. 77 శాతం పెట్టుబడులు ప్రైవేటు రంగం నుంచే రాబోతోందని, ప్రవైటు రంగం పెట్టుబడుల ద్వారా సంపద సృష్టించడమే కాకుండా సంక్షేమాన్ని కూడా చేపట్టబోతున్నామన్నారు. సమాజం మనకు ఎంతో ఇచ్చిందని సమాజానికి మనం కూడా ఎంతో కొంత తిరిగివ్వాలన్నారు. ఇది మనందరి బాధ్యతని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.

# యాదవ కార్పొరేషన్ చైర్మన్ ప్రమానస్వీకారానికి తరలిరాండి

**చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్**



తిరుపతి మార్చి 25 మనం న్యూస్:యాదవ కార్పొరేషన్ చైర్మన్ గా గొల్ల నరసింహ యాదవ్ ప్రమాణ స్వీకారోత్సవానికి విజయవతం చేయాలని బీసీ కులాలు సన్నాక సమావేశం తెలుగుదేశం పార్లమెంటు ఆఫీసులో మంగళవారం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి రజక సంఘం,గాండ్ల సంఘం,యాదవ సంఘం,నాయి బ్రాహ్మణ సంఘం,మత్స్యకారుల సంఘం,వడ్డెర సంఘం,వన్నెకుల క్షత్రియ సంఘం, పట్టు శాలి సంఘం, శాలివాహన సంఘం,నాయకులతో సమావేశాన్ని నరసింహ యాదవ్ నిర్వహించారు. ఏప్రిల్ 2 వతేదిన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఉదయం 9 గంటలకు తిరపతి పార్లమెంటు జిల్లా అధ్యక్షులు,మాజీ తుడా చైర్మన్, తిరుపతి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, నూతనంగా ఏపీ యాదవ కార్పొరేషన్ గొల్ల నరసింహ యాదవ్ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ స్వీకారోత్సవానికి తిరుపతి జిల్లా నుంచి పెద్ద ఎత్తున బీసీ కులాలు ప్రమాణ స్వీకారానికి వెళ్లాలని ఈరోజు సమావేశంలో అందరూ నిర్ణయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రజక కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కరాటే చంద్ర,గాండ్ల సాధికార కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యులు జగన్నాథం, శాలివాహన సాధికార కమిటీ పార్లమెంటు అధ్యక్షులు ఆముదాల తులసీదాస్, సాధికార కమిటీ రాష్ట్ర కమిటీ మెంబర్ గాండ్ల జగన్నాథం, యాదవ సాధికార రాష్ట్ర కమిటీ సత్తు మధుసూదన్ యాదవ్, రజక సాధికార కమిటీ పార్లమెంట్ అధ్యక్షులు అశోక్, బెస్త సాధికార కమిటీ కార్యవర్గ సభ్యులు రాష్ట్ర భక్తాచలం,వడ్డెర సాధికార పార్లమెంటు కమిటీ వడ్డెర అధ్యక్షులు శ్రీరాములు,మన్నె కుల క్షత్రియ కొండ రామారావు,పాలేకర్ సంగం వెంకట కృష్ణయ్య,రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుస్వామి యాదవ్,రజక సాధికార కమిటీ శంకర్, బీసీ సంఘర్షణ సమితి అధ్యక్షులు అక్కినపల్లి లక్ష్మయ్య,పట్టుశాలి జ్యోతి కుమారు,నాగరాజు,నాయి బ్రాహ్మణ సంఘం బాలరాజు, తెలుగు యువత అధ్యక్షులు గరిటి చెంచే యాదవ్,తదితరులు పాల్గొన్నారు.

# యాదవ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ గారి ప్రమాణ స్వీకారోత్సవం

యాదవ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్ గారి ప్రమాణ స్వీకారోత్సవానికి బీసీ కులాలు సన్నాక సమావేశం తెలుగుదేశం పార్లమెంటు ఆఫీసులో ఈరోజు సమావేశం నిర్వహించడం జరిగింది ఈ సమావే శానికి రజక సంఘం గాండ్ల సంఘం యాదవ సంఘం నాయి బ్రాహ్మణ సంఘం మత్స్యకారుల సంఘం వడ్డెర సంఘం వన్నెకుల క్షత్రియ సంఘం పట్టు శాలి సంఘం శాలివాహన సంఘం ఏప్రిల్ రెండో తారీకు విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఉదయం 9 గంటలకు తిరపతి పార్లమెంటు జిల్లా అధ్యక్షులు, మాజీ తుడా చైర్మన్ తిరుపతి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ఏపీ యాదవ కార్పొరేషన్ గొల్ల నరసింహ యాదవ్ గారి ప్రమాణ స్వీకారోత్సవానికి తిరుపతి నుండి పెద్ద ఎత్తున బీసీ కులాలు ప్రమాణ స్వీకారానికి వెళ్లాలని ఈరోజు సమావేశంలో అందరూ నిర్ణయించడం జరిగింది ఈ కార్యక్రమంలో రజక కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ కరాటే చంద్ర గాండ్ల సాధికార కమిటీ రాష్ట్ర కమిటీ సభ్యులు జగన్నాథం శాలివాహన సాధికార కమిటీ పార్లమెంటు అధ్యక్షులు ఆముదాల తులసీదాస్ సాధికార కమిటీ రాష్ట్ర కమిటీ మెంబర్ గాండ్ల జగన్నాథం యాదవ సాధికార రాష్ట్ర కమిటీ సత్తు మధుసూదన్ యాదవ్ రజక సాధికార కమిటీ పార్లమెంట్ అధ్యక్షులు అశోక్ బెస్త సాధికార కమిటీ కార్యవర్గ సభ్యులు రాష్ట్ర భక్తాచలం వడ్డెర సాధికార పార్లమెంటు కమిటీ వడ్డెర అధ్యక్షులు శ్రీరాములు మన్నె కుల క్షత్రియ కొండ రామారావు పాలేకర్ సంగం వెంకట కృష్ణయ్య రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మునుస్వామి యాదవ్ రజక సాధికార కమిటీ శంకర్ బీసీ సంఘర్షణ సమితి అధ్యక్షులు అక్కినపల్లి లక్ష్మయ్య పట్టుశాలి జ్యోతి కుమారు నాగరాజు నాయి బ్రాహ్మణ సంఘం బాలరాజు తెలుగు యువత అధ్యక్షులు గరిటి చెంచే యాదవ్ వెంకటగిరి నియోజకవర్గ

## చదువుతో పాటు క్రీడలు అవసరం.




బుచ్చినాయుడు కండ్రిగ, మార్చి 25,మనం న్యూస్. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమని ఎం ఈ ఓ రవీంద్రనాథ్ అన్నారు. మంగళవారం .బి యన్ కండ్రిగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మ్యాజిక్ బస్సు వారిచే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మండెలేజ్ ప్రోగ్రాంలో స్పోర్ట్స్ స్పోర్ట్స్ ఎక్సెన్స్ ప్రోగ్రాంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఉద్దేశించి ప్రధానోపాధ్యాయులు, ఎంఈవోలు మాట్లాడారు. ఆరోగ్యం పెంపొందించడానికి,పిల్లల యొక్క అభివృద్ధికి ఆటలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రమణయ్య, క్లస్టర్ మేనేజర్ పాలకొండ ఆనంద్, కోచ్ రాంబాబు మురళి కిరణ్ తదితరు పాల్గొన్నారు.

## నల్లగంగమ్మకు ఘనంగా అభిషేకాలు



శ్రీకాళహస్తి మార్చి25,మనం న్యూస్ శ్రీకాళహస్తి పట్టణంలోని బహుదూర్ పేటలో ఉన్న శ్రీ శ్రీ శ్రీ నల్ల గంగమ్మకు మంగళవారం ఘనంగా అభిషేకాలు నిర్వహించారు. ఉదయం 9 గంటలకు అమ్మవారికి పసుపు ,కుంకుమ ,పాలు,పెరుగు,తేనె,తో అభిషేకం జరిగింది. అలాగ్ మధ్యాహ్నం అమ్మవారికి పంచ హారతులు సమర్పించారు. అశేష భక్తజనం అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి కృప కటాక్షాలను పొందారు. సాయంత్రం అమ్మవారి ఊరేగింపు అత్యంత వైభవంగా జరిగింది. రాత్రి గ అమ్మవారికి మహా కుంభం వేశారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.




## ఇంటింటికి చెత్త బుటీలు పంపిణీ కార్యక్రమం

వెదురు కుప్పం. మనం న్యూస్ మార్చి 25: వెదురు కుప్పం మండలం గొడుగుచింత గ్రామ పంచాయతీ గొడుగుచింత గ్రామంలో ఇంటింటికీ చెత్త బుట్టలు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సర్పంచ్ నక్కా బాబు మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఈ మీరు వాడే చెత్తను ఆ బొట్టులో వేసి వచ్చే వాహనములో చేయాలని కోరారు. అదేవిధంగా మన గ్రామం చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలి, మన వీధులలో ఎక్కడపడితే అక్కడ చెత్త పారాబోయరాదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ నరేష్,నాయకులు మధు,ముని,భాస్కర్ నాయుడు, దాము,నవీన్ నాయుడు,వెంకటాద్రి, కె మురళి మరియు గ్రామస్తులు ...ఈ సందర్భంగా పరిసరాల పరిశుభ్రత, ఇంటి నుంచి చెత్త సేకరణ మొదలగు విషయాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆర్ సి పురం లో ఉపాధి హామీ సామాజిక తనిఖీ బహిరంగ సభ

రామచంద్రపురం: మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాలలో చేసిన ఉపాధి హామీ పనులను 18వ విడత సామాజిక తనిఖీ బృందం తనిఖీ చేసి మంగళవారం ఉదయం 10 గంటలకు ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో బహిరంగ సభ నిర్వహించినట్లు ఎంపీడీవో ఇందిరమ్మ తెలిపారు.. ఏప్రిల్ 1 తేదీ 2023 నుండి 31 మార్చి 2024 వరకు జరిగిన ఉపాధి హామీ పనులను తనిఖీ చేసి గుర్తించిన అవినీతి అక్రమాలను బహిరంగ సభలో తనిఖీ బృందం వెల్లడించనుంది. ఈ ఉపాధి హామీ బహిరంగ సభకు డ్వామా పథక సంచాలకులు శ్రీనివాస్ ప్రసాద్, మండల ప్రజా ప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారు. ఈ బహిరంగ సభలో ఉపాధి కూలీలకు ఏవైనా సమస్యలు ఉంటే అధికారులు దృష్టికి తీసుకురావాలని ఆమె కోరారు. ఉపాధి సిబ్బంది, క్షేత్ర సహాయకులు బహిరంగ సభకు తప్పక హాజరు కావాలని ఆదేశించారు.





## మున్సిపాలిటీలో విగ్రహాల పరిరక్షణ కొరకు సీసీ కెమెరాలు వితరణ కార్యక్రమం

కుప్పం మార్చి 25 మనం న్యూస్: కుప్పం మునిసిపాలిటీ కి సంబంధించిడాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మరియు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహాల పరిరక్షణలో భాగంగా పట్టణ సీఐ శంకరయ్య గారి సూచనల మేరకు నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు జాకీర్ అహ్మద్, పురపాలక సంఘం ఫ్లోర్ లీడర్ జిమ్ దాము, కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్ లు సిసి కెమెరాలను వితరణ చేయగా పట్టణ సిఐ శంకరయ్య గారు, పోలీసు సిబ్బంది దగ్గరుండి నాయకుల విగ్రహాల వద్ద సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరిగింది.

## అభివృద్ధి పనులకై స్థల పరిశీలన.



గుడిపాల. మార్చి 25 మనం న్యూస్ మండల కేంద్రంలో సింగల్ విండో కార్యాలయం వెనుక భాగంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని మంగళవారం చూడ (చిత్తూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ) చైర్మన్ కటారి హేమలత చిత్తూర్ ఆర్డీవో శ్రీనివాసులు తాసిల్దార్ జయంతి పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చూడ ఆధ్వర్యంలో అభివృద్ధి పనుల నిమిత్తం నూతన నిర్మాణాల క అణువైన స్థలం కోసం స్థల పరిశీలన చేసినట్లు వాళ్ళు తెలిపారు కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## ఏసీ డీల్స్ పై ఫ్లిప్‌కార్ట్ నూతన ప్రచారం

తిరుపతి మార్చి 25 మనం న్యూస్ : భారతదేశ స్వదేశీ ఇ కామర్స్ ప్లాట్‌ఫామ్ అయిన ఫ్లిప్‌కార్ట్ తీవ్రమైన వేసవి వేడిని ఎదుర్కోవడానికి చమత్కారం, సాటిలేని ఆఫర్‌లను ఏసి డీల్స్ సో గుడ్, ఇండియా రహేగా కూల్' అనే కొత్త ప్రచారాన్ని ప్రారంభించింది. 22 ఫీట్ ట్రైబల్ వరల్డ్‌వైడ్ ఆధ్వర్యంలో ఫ్లిప్‌కార్ట్ ప్రచారం రూపొందించిందని ఫ్లిప్‌కార్ట్ మీడియా విభాగ హెడ్ ప్రతీక్ శెట్టి అన్నారు. ఎయిర్ కండిషనర్లు, ఫ్యాన్లు, కూలర్లు వంటి చల్లదనపు పరిష్కారాలు వేసవి వేడి, చికాకుల నుండి ఉపశమనాన్ని ఎలా అందిస్తాయో ఈ ప్రచారం వెల్లడిస్తుందన్నారు. ఈ ప్రచారం మార్చి 26 నుంచి 31 వరకు జరిగే ఫ్లిప్‌కార్ట్ కూలింగ్ డేస్‌తో పాటుగా జరుగుతుందన్నారు. ఈ ప్రచారంలో భాగంగా రూ. 26,490 నుండి ప్రారంభమయ్యే ఎయిర్ కండిషనర్లు, రూ.1,999 నుండి ప్రారంభమయ్యే విద్యుత్ ఆదా చేసే ఫ్యాన్‌లు రూ. 3,999 నుండి ప్రారంభమయ్యే కూలర్‌ల వంటి ఉత్పత్తులను అందిస్తున్నామన్నారు. "ఫ్లిప్‌కార్ట్ వద్ద ఏసి డీల్స్ సో గుడ్, ఇండియా రహేగా కూల్' ప్రచారంతో ఫ్లిప్‌కార్ట్ కూలింగ్ డేస్ ద్వారా, దేశవ్యాప్తంగా గృహాలకు సరసమైన, విద్యుత్ ఆదా చేసే చల్లదనపు పరిష్కారాలను మరింత అందుబాటులోకి తీసుకురావాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.

## దివ్యరామం ఉదయం 6 గంటలకు తెరవాలి



తిరుపతి,మార్చి25,మనం న్యూస్:తిరుపతి దివ్య రామం పచ్చని చెట్లతో ప్రకృతి ఒడిలో వాకింగ్ చేయడం వలన ఆహ్లాదంగా ఉండడంతో తిరుపతి ప్రాంతంలో నివసించే వారు ఎక్కువమంది వాకర్స్ ఆరోగ్య పరిరక్షణలో భాగంగా వాకింగ్, యోగ, షటిల్ వంటివి అడ్డుతువుంటారు. కానీ

పులి , ఎలుగు బంటి సంచరిస్తున్నదనే కారణంగా టైమింగ్ మార్చడం వల్ల నా అనేక ఇబ్బందులు గురు అవుతున్నారు. ఉదయం 7:30 గంటల నుండి 9:30 గంటల వరకు వాకర్ అనుమతిస్తామని హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. అయితే ఈ సమయం అందరూ కూడా తమ తమ పనుల్లో వెళ్లడానికి ఇబ్బందిని కలిగిస్తుందని, మహిళలు వంట చేసి పిల్లల్ని స్కూల్ పంపించడం, పిల్లలు పరీక్షల వున్నాయి.

అనంతరం ఉద్యోగాలు చేసుకోవడం వంటి ఉంటాయని తెలియజేశారు. అనంతరం వాకర్స్ అందరూ ఉదయం 6 గంటలకే దివ్యారామం ఓపెన్ చేయాలని నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది.

## పల్లెల్లో శాంతిభద్రతల పరిరక్షణ మా లక్ష్యం

**పల్లెనిద్రలో ట్రైనీ ఐపీఎస్ హేమంత్**



రామచంద్రపురం మార్చి 25 మనం న్యూస్ :పచ్చని పల్లెలలో శాంతిభద్రతల పరిరక్షణ తమ ముఖ్య ఉద్దేశమని తిరుపతి జిల్లా ట్రైనీ ఐపిఎస్ హేమంత్ అన్నారు. సోమవారం రామచంద్రాపురం మండలం గంగిరెడ్డి పంచాయతీ,పద్మావల్లిపురం(గొల్లపల్లి)ల్లో పల్లెనిద్ర చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో శాంతిభద్రతలు పరిరక్షించినప్పుడే ఆ గ్రామం అభివృద్ధి చెందుతుందని ట్రైనీ ఐపీఎస్ అధికారి హేమంత్ అన్నారు. గొల్లపల్లి గ్రామంలో స్థానిక ఎస్సై రవీంద్ర నాయక్ తో కలిసి పల్లెనిద్ర చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులను అడిగి గ్రామంలో శాంతిభద్రతల సమస్యలు, దొంగతనాలు,లాంటి పై అరా తీశారు. గ్రామంలో కి కొత్త వ్యక్తులు,అనుమానితులు ఎవరైనా వస్తే అలాంటి వారి సమాచారాన్ని తమకు అందించాలన్నారు. ముఖ్యంగా గ్రామంలో రాజకీయ కక్షలు,ముఠా తగాదాలు లేకుండా అందరూ కలిసిమెలిసి శాంతియుతంగా ఒకరికొకరు సహకరించు కుంటూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు జీవరత్నం,నాగభూషణం,కువైట్ సుబ్బయ్య,అశోక్,తదితరులు పాల్గొన్నారు.